ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 06.04.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత రాజకీయాల్లో 'దేశమే ప్రథమం' అనే కొత్త సిద్ధాంతాన్ని భారతీయ జనతా పార్టీ నెలకొల్పిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ స్పష్టం చేశారు.

3. దేశంలో మహిళల భద్రత, గౌరవాన్ని కాపాడేందుకు పటిష్టమైన చట్టాలు ఉన్నాయని జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ విజయ రహత్కర్ తెలిపారు.

4. ఐపిఎల్ క్రికెట్‌లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఈరోజు కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరుగుతుంది.

**FUR REV PM BJP FOUNDATION**

భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీడియో సందేశం ద్వారా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. భారత రాజకీయాల్లో 'దేశమే ప్రథమం' అనే కొత్త సిద్ధాంతాన్ని బీజేపీ నెలకొల్పిందని అన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి, డా. లాల్ కృష్ణ అద్వానీ వంటి మహనీయుల సేవలను గుర్తు చేసుకోవటంతో పాటు పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలకు కూడా నరేంద్రమోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు.

బైట్ - NARENDRA MODI

మహిళా రిజర్వేషన్ల హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని, 2029 ఎన్నికలు నారీ శక్తి వందన్ అధినీయం ప్రకారం జరుగుతాయని వెల్లడించారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ దార్శనికత అయిన అంత్యోదయ సిద్ధాంతంతో పని చేస్తూ తమ ప్రభుత్వం 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి కల్పించమని అన్నారు. యూనిఫాం సివిల్ కోడ్, ఒక దేశం ఒక ఎన్నికలు వంటి అంశాలపై దేశంలో  చర్చ జరుగుతోందని, ఇది జాతీయ సమగ్రతకు, సుపరిపాలనకు బీజేపీ కట్టుబడి ఉంది అన్నదానికి  నిదర్శనమని పేర్కొన్నారు.

**NSD**

**NITIN NABIN**

లక్షలాది మంది కార్యకర్తల అంకితభావం, నిబద్ధతే పార్టీ అసలైన బలమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నబిన్... పార్టీ ప్రయాణంలో, విజయాల్లో పాలుపంచుకున్న మాజీ జాతీయ అధ్యక్షులందరినీ స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. 1980లో పార్టీ స్థాపించినప్పటికీ.. జనసంఘ్ కాలంలో ప్రారంభమైన సిద్ధాంతం, జాతీయవాద స్ఫూర్తి నేటికీ అందరికీ స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు.

బైట్ ... నితిన్ నబీన్

NSD

**PM ASSAM RALLY:**

అస్సాం, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రేపటితో ముగియనున్న నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల అగ్రనేతలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ మూడు రాష్ట్రాల్లోని మొత్తం 296 స్థానాలకు గురువారం ఒకే విడతలో పోలింగ్ జరుగుతుంది. సీనియర్ బిజెపి నేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు అస్సాంలో రెండు బహిరంగ సభల్లో

ప్రసంగించారు. హోజాయ్‌లో జరిగిన ర్యాలీలో మోదీ మాట్లాడుతూ... అస్సాంలోని ప్రతి జిల్లా, ప్రాంతం అభివృద్ధి తమ పార్టీ, NDA అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో అస్సాం అభివృద్ధికి దూరమైందని, ఆ పార్టీ కేవలం తన స్వప్రయోజనాల కోసమే పనిచేసిందని మోదీ ఆరోపించారు.

## S/B-PM MODI ON DIBRUGARH CONNECTIVITY

అంతకుముందు ప్రధానమంత్రి బార్పేటలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కూడా పాల్గొన్నారు.

మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుదుచ్చేరిలోని లాస్పేట్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేరళలో ప్రచారం చివరి దశకు చేరుకోవడంతో, రాష్ట్రంలోని మొత్తం 140 నియోజకవర్గాల్లో వివిధ పార్టీల సీనియర్ నేతల నేతృత్వంలో సమావేశాలు, రోడ్ షోలతో రాజకీయ వాతావరణం సందడిగా మారింది.

## S/B-RAHUL GANDHI-STATEHOOD

NSD

**AMIT SHAH-PUDUCHERRY**

పుదుచ్చేరిలో పారిశ్రామిక కారిడార్‌ను అభివృద్ధి చేయడంతో పాటు, ఆ ప్రాంతాన్ని 'బ్లూ ఎకానమీ' హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. మన్నడిపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థికి మద్దతుగా తిరుక్కన్నూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా ప్రసంగిస్తూ... పుదుచ్చేరిని సర్వతోముఖాభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్చేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఏడాదికి మూడు లక్షల యూనిట్ల సామర్థ్యం కలిగిన ల్యాప్‌టాప్ తయారీ యూనిట్‌ను పుదుచ్చేరిలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

NSD

**TEV. NEW CHAIRPERSON-WOMEN WORKPLACE**

దేశంలో మహిళల భద్రత, గౌరవాన్ని కాపాడేందుకు అత్యంత పటిష్టమైన చట్టాలు ఉన్నాయని జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ పేర్కొన్నారు. ప్రతి మహిళ చట్టం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని సూచించారు. న్యూఢిల్లీలోని ఆకాశవాణి ఆధ్వర్యంలో 'మహిళల సమస్యలు - సాధికారత చర్యలు' అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా విజయ రహత్కర్ మాట్లాడుతూ... స్త్రీ, పురుషులకు సమాన అవకాశాలు, సమాన గౌరవం కల్పించాలని అన్నారు. వేధింపుల నిరోధక చట్టం 2013, గృహహింస నిరోధక చట్టం వంటి కీలక చట్టాల గురించి అవగాహన లేకపోవడం వల్లే చాలామంది మహిళలు న్యాయం పొందలేకపోతున్నారు.

మహిళలు తాము పని చేస్తున్న ప్రదేశాల్లో వేధింపులకు తావులేకుండా సురక్షితంగా ఉండాలని ఆకాశవాణి న్యూస్ సర్వీసెస్ డివిజన్ డైరెక్టర్ జనరల్ ధీరజ్ ఎం. కాకాడియా అన్నారు. మహిళా సాధికారత, చట్టపరమైన అవగాహన కల్పించేందుకు జాతీయ మహిళా కమిషన్‌తో కలిసి ఆకాశవాణి ఒక ప్రత్యేక ధారావాహికను ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు.

**NSD**

**EVE RS OATH**

రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన 19 మంది సభ్యులతో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ప్రమాణ స్వీకారం చేయించారు. కేంద్ర సహాయ మంత్రి రామ్ దాస్ అథవాలే, సీనియర్ NCP (SCP వర్గం) నాయకుడు శరద్ పవార్ ఈ ఉదయం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిద్దరూ మహారాష్ట్ర నుండి సభకు తిరిగి ఎన్నికయ్యారు. వీరితో పాటు తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

NSD

**FISH PRODUCTION**

2013-14లో 95 లక్షల టన్నులుగా ఉన్న చేపల ఉత్పత్తి, 2024-25 నాటికి 197 లక్షల టన్నులు దాటిందనీ ప్రభుత్వం పేర్కొంది. ఈ గణనీయమైన వృద్ధితో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద సముద్ర ఉత్పత్తుల దేశంగా అవతరించింది. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం.. 2014-15 నుండి అమలు చేస్తున్న మత్స్యకార పథకాల ద్వారా దాదాపు 74 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించాయి.

NSD

**NSO-సర్వే**

అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కలుపుతూ మొట్టమొదటిసారిగా సేవారంగ సంస్థల వార్షిక సర్వేని కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ స్టాటిస్టిక్స్ కార్యాలయం ప్రారంభించింది. ఈనెల నుండి మొదలయ్యే ఈ సర్వే.. దేశంలోని నమోదిత సేవా రంగ సంస్థల సమగ్ర డేటాబేస్‌ను రూపొందించడమే లక్ష్యంగా పని చేస్తోంది.

NSD

**ISRAEL - IRAN ATTACK**

ఇరాన్‌లోని అసలుయే వద్ద ఉన్న సౌత్ పార్స్ పెట్రోకెమికల్ ప్లాంట్‌పై తాము దాడి చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. తమ కేంద్రంపై దాడి జరిగిందని ఇరాన్ ధృవీకరించిన తర్వాత ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇరాన్ పెట్రోకెమికల్ ఉత్పత్తిలో సుమారు 50 శాతం వాటా కలిగిన అతిపెద్ద కేంద్రంపై అత్యంత శక్తివంతమైన దాడి చేసినట్లు కాట్జ్ పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవకపోతే ఈ వారం విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై దాడులు జరిగే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

NSD

## EVE IPL

ఐపిఎల్ క్రికెట్‌లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఈరోజు కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

నిన్న రాత్రి బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు, చెన్నై సూపర్ కింగ్స్ పై 43 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది.

NSD

**ఏపీ - హెచ్‌పీవీ వ్యాక్సిన్**

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మరో 1,90,890 డోసుల హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (HPV) వ్యాక్సిన్‌ను పంపింది. గత నెలలో తొలి దశ కింద 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా రక్షణ కల్పించేందుకు 1,90,800 డోసులను పంపిణీ చేసింది. గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుంది.

NSD

**BS DP-I 06-04-2026**

**FUR REV PM BJP-FOUNDATION**

Prime Minister and Senior BJP leader Narendra Modi today said that the BJP has established a new principle in Indian politics of Nation first. Mr Modi made these remarks in his video message on the occasion of the 47th foundation day of the BJP today. In his video message, Mr Modi said that the day gives an opportunity to express gratitude towards the party for providing an opportunity to serve the nation. On the occasion, he also remembered the founders of the BJP including, Dr Shyama Prasad Mukherjee, Deen Dayal Upadhyay, Nanaji Deshmukh, Kushabhau Thackrey, Atal Bihari Vajpayee, Dr Lal Krishna Advani and Murli Manohar Joshi. He also acknowledged the contribution of the party workers who worked day and night for the party.

**BYTE-NARENDRA MODI**

The Prime Minister noted that the BJP has fulfilled its promise of women reservation. He added that the government is working towards

ensuring that the elections of 2029 will be conducted as per the Nari Shakti Vandan Adhiniyam. **Mr Modi highlighted that the BJP today has emerged as a symbol of good governance and effective last-mile delivery. He noted that working with the vision of Deen Dayal Upadhyay's Antyodaya, the government has succeeded in lifting 25 crore people out of poverty.**

**BYTE-NARENDRA MODI**

**He further pointed to the party's future agenda, saying that Serious discussions are taking place in the country today on topics like Uniform Civil Code and One Nation One Election. Mr Modi noted that this reflects BJP's commitment to national integration and efficient governance.**

He added that today the prominence of the BJP is visible to everyone. He said, only those who have dedicated themselves to the party's mission and been part of this journey can truly understand the hard work, discipline, sacrifice, and perseverance of the millions of workers who brought the party to this juncture.

**BYTE-NARENDRA MODI**

**<><><>SAKLEN/1402HRS**

**BS DP-I 06-04-2026**

**NITIN NABIN- BJP**

BJP National President Nitin Nabin today said that the party's strength rests on the dedication and commitment of lakhs of its workers. He made these remarks while addressing party workers on the occasion of BJP's 47th foundation day at New Delhi. He also remembered and paid tribute to all former national presidents of the party who contributed to the party's journey and success. Mr Nabin highlighted that the party was established in 1980, but the ideology and spirit of nationalism that began in the Jan Sangh era continue to inspire all even today.

**BYTE- NITIN NABIN**

**<><>ADITYA/PRIYA/1409 HRS**

**PM ASSAM RYALLY:**

Senior leaders from multiple political parties have stepped up their outreach efforts in Assam, Keralam and Puducherry as campaigning for the Assembly elections in these regions enters its final day tomorrow. Polling for 126 seats in Assam, 140 in Keralam and 30 seats in Puducherry will be held in a single phase on Thursday. Senior BJP leader and Prime Minister Narendra Modi addressed two public meetings in Assam today. Addressing a rally at Hojai this afternoon he reiterated that the development of every district and region of Assam remains a top priority for his party and the National Democratic Alliance. Mr. Modi alleged that Assam was deprived of development during the Congress tenure and that the party worked primarily for its own interests.

**[S/B-PM MODI ON DIBRUGARH CONNECTIVITY-33 SECS]**

Earlier, Prime Minister Modi addressed an election rally in at Barpeta.

Senior Congress leader Rahul Gandhi addressed a public meeting at Lawspet in Puducherry. Mr Gandhi reaffirmed the Congress party’s commitment to grant full statehood to Puducherry.

**[S/B-RAHUL GANDHI-STATEHOOD-32 SECS]**

In Keralam, on the penultimate day of campaigning, all 140 Assembly constituencies in the state are busy with meetings and roadshows by senior leaders from various political parties.

**<><><>**

**GAURAV :: HC EP-I 06.04.2026**

**AMIT SHAH-PUDUCHERRY**

Senior BJP leader and Union Home Minister Amit Shah today said that plans are underway to develop an industrial corridor in Puducherry and promote the Union Territory as a Blue Economy hub. Addressing an election meeting at Thirukkannur in support of BJP candidate in the Mannadipet constituency, Mr. Shah asserted that the NDA is committed to transforming Puducherry into a fully developed region. Highlighting development initiatives, Mr. Shah said a laptop manufacturing unit has been established in Puducherry with an annual production capacity of three lakh units. On employment, he claimed that the unemployment rate, which he said had risen to 47 per cent during the earlier regime, has come down significantly to 4.3 per cent under the NDA government. Mr. Shah alleged that the previous Congress government led by V. Narayanasamy had pushed Puducherry into backwardness, while the NDA government has

focused on development with strong support from the Centre.

**<><>Bibin S Nath, Puducherry, MAIL, 1752 HRS**

**GAURAV EP-I 06.04.2026**

**EVE RS-OATH**

Vice President and Rajya Sabha Chairman C P Radhakrishnan today administered the oath to ninteen newly elected members of the Upper house. Union Minister of State Ramdas Athawale and senior NCP-SCP leader Sharadchandra Pawar took oath as the member of Rajya Sabha this morning. Both leaders are re-elected to the house from Maharashtra. Dr Jyoti Nagnath Waghmare and Ramrao Sakharam Wadkute also took oath. Meanwhile, six members from Tamil Nadu, including Christopher Manickam, L K Sudhish, Dr Anbumani Ramadoss, and Tiruchi Siva also took oath of the Upper House. The Vice-President also administered oath to Babul Supriya Baral, Rukmini Mallik, Dr Menaka Guruswamy and Rajeev Kumar from West Bengal. Further, three members from Odisha, including Santrupt Mishra, Manmohan Samal and Dilip Kumar Ray took the oath.

**RISHU/SHIVANG/PRIYA/1504**

**BS DP-I 06.04.2026**

**FISH PRODUCTION**

Country's fish production has doubled in the last ten year to over 197 lakh tonnes in 2024-25 from over 95 lakh tonnes in 2013-14. This places India as the second largest producer of marine products in the world. According to the government the fisheries-related schemes implemented since 2014-15 have generated over 74 lakh direct and indirect employment opportunities. Seafood exports also expanded significantly to over 62 thousand crore rupees in the last financial year. Frozen shrimp remains the dominant export commodity, with the US and China serving as key markets, highlighting the sector's expanding scale and growing global competitiveness.

India now accounts for around eight per cent of global fish output, and with the Union Budget 2026-27 earmarking the highest-ever total annual support of two thousand 761 crore rupees for the sector, the country's fish production is poised to accelerate.

Pradhan Mantri Matsya Sampada Yojana launched in 2020, continues to be the central pillar of fisheries development. The comprehensive scheme focuses on production enhancement, infrastructure, and value chain development. The Kisan Credit Card for fisheries has also improved access to institutional credit, with benefits under the scheme reaching to four lakh 39 thousand fishermen. Insurance coverage has been extended to 3.3 million beneficiaries, and livelihood support has benefited about 7.44 lakh fishermen families.

**<><><>NEELAM/ IANS /1400**

**AURAV EP II 06.04.26**

**ISRAEL - IRAN ATTACK**

Israel has said that it attacked the South Pars petrochemical plant at Asaluyeh, Iran. Israel's defence minister, Israel Katz, made the announcement after Iran said the facility had been attacked. Katz said Israel had carried out a powerful strike on the largest petrochemical facility in Iran, responsible for about 50 per cent of the country's petrochemical production. The attack comes amid heightened tensions, as US President Donald Trump has warned of potential strikes on power plants and bridges this week if the Strait of Hormuz is not reopened.

**<><><> VIKAS/PTI/1726**

**GAURAV EP-II**

**06.04.2026**

**EVE IPL**

In IPL Cricket, Kolkata Knight Riders will face Punjab Kings at Eden Gardens in Kolkata today. The match will begin at 7:30 PM. Royal Challengers Bengaluru defeated Chennai Super Kings by 43 runs at the M. Chinnaswamy Stadium in Bengaluru last night. <><><>

**PARAS/NET/CB/1553**